“ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం, ఒకవేళ ఎవరైనా ఒకడు నా నుంచి ధనాన్ని కాజేయాలనే ఉద్దేశ్యంతో నా వద్దకు వస్తే, మీరు ఏమంటారు?”

అబూ హురైరాహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా అడిగాడు: “ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం, ఒకవేళ ఎవరైనా ఒకడు నా నుంచి ధనాన్ని కాజేయాలనే ఉద్దేశ్యంతో నా వద్దకు వస్తే, మీరు ఏమంటారు?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నీ ధనాన్ని అతనికి ఇవ్వవద్దు”, అపుడు అతడు ఇలా అన్నాడు: “ఒకవేళ అతడు నాతో పోరాటానికి దిగితే?”; దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం: “నీవు కూడా అతనితో పోరాడు” అన్నారు. మళ్ళీ అతడు: “ఒకవేళ ఆ పోరాటంలో అతడు నన్ను చంపివేస్తే?” అని అడిగాడు, దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం: “అపుడు నీవు “షహీదు”గా పరిగణించబడతావు” అన్నారు; అపుడు అతడు మళ్ళీ: “ఒకవేళ నేనే అతడిని చంపివేస్తే?” అని అడిగాడు. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అతడు నరకంలో ఉంటాడు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇలా అన్నాడు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం!, “ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి నా డబ్బును బలవంతంగా లాక్కోవడానికి వస్తే మీరు ఏమంటారు?” ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నీవు అతనికి లొంగిపోయి నీ డబ్బు ఇవ్వవలసిన అవసరం లేదు." దానికి ఆ వ్యక్తి ఇలా అన్నాడు: “ఒకవేళ అతడు నాతో పోరాటానికి దిగితే?” దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అతనితో ఎదురు పోరాటం చేయడానికి నీకు కూడా అనుమతి ఉన్నది.” అపుడు ఆ వ్యక్తి ఇలా అన్నాడు: “ఒకవేళ అతడు నన్ను చంపివేస్తే?” ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం “నీవు షహీదుగా (అమరవీరునిగా) పరిగణించబడతావు” అన్నారు. ఆ వ్యక్తి మళ్ళీ ఇలా అన్నాడు: “మరి ఒకవేళ నేను అతడిని చంపివేస్తే?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం: “పునరుత్థాన దినమున ఆ వ్యక్తి నరకాగ్నిలో వేయబడడానికి అర్హుడవుతాడు” అన్నారు.

http://www.sunnah.global/hadeeth/te/show/3557